# 0139

Total No. of Questions - **10**
Total No. of Printed Pages - **4**

**Regd. No.**

## Part - III

# TELUGU, Paper - I

## (Modern Language)

## MODEL QUESTION PAPER (FOR IPE 2020-21 ONLY)

***Time :* 3 Hours** **_Max. Marks :_ 100**

**సూచన : ప్రశ్నపత్రం ప్రకారం వరుసక్రమంలో సమాధానాలు రాయాలి.**

**I.** (అ) ఈ క్రింది పద్యములలో **ఒకదానికి** సమగ్ర వ్యాఖ్య వ్రాయండి. 1 × 8 = 8

1. ఘనబాహాబలదుర్నివారమహిమన్ గంధర్వవీరుల్ సుయో
ధనుఁ దత్కాంతలఁ దత్సహోదరుల బంధప్రాప్తులం జేసి కై
కొని వేపోవుచు నున్న వా రదె; రిపుక్షోభంబు గావించి, నీ
యనుజవ్రాతముఁ గావవే కరుణ నిండారంగ రాజోత్తమా!

2. అమరవరేణ్యు పన్పయిన, నావల యెయ్యది యైన, నిష్టు ధ
ర్మమహితుఁడైన ధర్మజుసమక్షమునం దెఱిఁగించి, యాతఁడే
క్రమమున నెద్ది సెప్పె నది గొకొని చేయుము; నీవు మత్ప్రియా
ర్థము చనుదెమ్ము నావుడును దాని కొడంబడి చిత్రసేనుఁడున్.

3. ఎన్నఁడు నిట్టి సాహసము లింక నొనర్పుకు మయ్య! దుర్జనుం
డన్నన సాహసక్రియలందుఁ గడంగి నశించుఁ; గావునం
గ్రన్నన తమ్ములన్ దొరలఁ గైకొని యిమ్మలఁ బొమ్ము వీటికిన్;
సన్నుత? దీని కొండొకవిషాదముఁ బొందకుమీ మనంబునన్?

(ఆ) ఈ క్రింది పద్యములలో **ఒకదానిని** పాదభంగం లేకుండా పూరించండి. 1 × 4 = 4

1. బలియుండా ........................... వారుద్ధత క్రోధులై.

2. గురుపద సద్మసద్మ ...................... బసవా బసవా వృషాధిపా.

3. మాయాసంగర ....................... కౌరవ్యసైన్యంబునన్.

Turn Over

**II.** ఈ క్రింది వానిలో **మూడింటికి** సందర్భసహిత వ్యాఖ్యలు వ్రాయండి. $3 \times 4 = 12$

1. కరుణ సేయ నీకుం దగదే!
2. యిరవుగ సరిగావు దీనికే ధర్మముల్
3. అన్యులెందు నెవ్వరైనను భయమేమి మాకు?
4. నన్ను బనిచిన వచ్చితి బార్థ! వినవె
5. దీని కొండకవిషాదము బొందకుమీ మనంబునన్
6. ఏ దిక్కున త్యాగం ఏ దిక్కున రాగం దాక్కుని సెలవేస్తాయో.
7. బరువుగా బరువుగా నడుస్తున్నాడు బానిసీడు.
8. జీవనం ప్రసాదించే సుభిక్షకాలం ఇంకా రాలేదు.

**III.** ఈ క్రింది వానిలో **ఒకదానికి** 25 పంక్తులలో సమాధానం వ్రాయండి. $1 \times 8 = 8$

1. ఘోషయాత్ర వృత్తాంతాన్ని వివరించండి.
2. పాల్కురికి సోమన భక్తి తత్పరతను తెలుపండి.
3. దాశరథి కవితా ప్రాశస్త్యాన్ని తెలుపండి.
4. ఘోషయాత్ర పాఠం ద్వారా విద్యార్థిగా నీవు గ్రహించిన విషయాలను చర్చించండి.

**IV.** ఈ క్రింది వానిలో **రెండింటికి** 5-6 పంక్తులలో సంగ్రహ సమాధానము వ్రాయండి. $2 \times 4 = 8$

1. ధర్మరాజు దుర్యోధనునికి చెప్పిన హితోపదేశం ఏమిటి ?
2. చిత్రసేనుడికి, అర్జునుడికి మధ్య జరిగిన సంభాషణ వివరించండి.
3. ఎఱ్ఱన కవితారీతులను వివరించండి.
4. దాశరథి పరిచయాన్ని రాయండి.
5. దాశరథి పేర్కొన్న వైజ్ఞానిక అంశాలను తెలుపండి.

**V.** క్రింది వానిలో **ఒకదానికి** 25 పంక్తులలో సమాధానము వ్రాయండి. $1 \times 8 = 8$

1. వీర రాజమ్మ - వీరవనిత ఎట్లా అయ్యిందో తెలుపండి.
2. సదాశివరెడ్డి పౌరుషాన్ని వివరించండి.

3. పోతన పాండిత్యప్రకర్షను వివరించండి.

4. వెట్టిచాకిరి నుండి కడపురం ఏ విధంగా విముక్తిపొందిందో తెలుపండి.

**VI.** ఈ క్రింది వానిలో **రెండింటికి** 5–6 పంక్తులలో సంగ్రహ సమాధానము వ్రాయండి. 2 × 4 = 8

1. వీరగాథలు అంటే ఏమిటి ?

2. కపిలవాయి లింగమూర్తి రచనలు పేర్కొనండి.

3. చినవెంకటరామారావు జీవిత విశేషాలు తెలుపండి.

4. సర్వయ్యను పంతులు ఎట్లా హింసించాడు?

5. పాపారావు దొర కచ్చడంలో ఎట్లా ఉన్నాడు?

**VII.** ఈ క్రింది వానిలో **రెండింటికి** 20 పంక్తులలో సమాధానము వ్రాయండి. 2 × 6 = 12

1. కవిని నిర్వచించుము.

2. కావ్య నిర్వచనాలు వ్రాయుము.

3. కావ్య భేదాలను వివరింపుము.

4. కావ్య ప్రయోజనాలు వ్రాయుము.

5. కావ్య హేతువులను పేర్కొనుము.

**VIII.** ఈ క్రింది వానిలో **రెండింటికి** 20 పంక్తులలో సమాధానము వ్రాయండి. 2 × 6 = 12

1. విమర్శ అనగానేమి?

2. విమర్శకుని లక్షణాలను తెలుపుము.

3. విమర్శ ప్రయోజనాలను వివరింపుము.

4. విమర్శ లక్షణాలను తెలుపుము.

5. విమర్శ భేదాలను వివరించండి.

**IX.** (అ) ఈ కింది వానిలో **ఒకదానికి** లక్ష్య, లక్షణ సమన్వయం చేయండి. 1 × 5 = 5

1. ఛేకానుప్రాస 2. యమకం

3. రూపకాలంకారం 4. శ్లేషాలంకారం

(ఆ) ఈ కింది ఉదాహరణ ఏ అలంకారమో గుర్తించి, లక్షణ సమన్వయం చేయండి. 1 × 5 = 5

1. రాజు కువలయానందకరుడు

**X.** (అ) ఈ కింది వానిలో **ఒకదానికి** లక్ష్య, లక్షణ సమన్వయం చేయండి. 1 × 5 = 5

1. ఉత్పలమాల

2. చంపకమాల

3. కందం

4. తేటగీతి

(ఆ) ఈ కింది పద్యపాదమునకు గణ విభజన చేసి, యతిప్రాసలను గుర్తించి, ఏ పద్యపాదమో తెలుపుము. 1 × 5 = 5

1. అగ్రజ వాక్యముల్ దలచి యర్జునుఁ డప్పుడు వారితోడ

* * * * *